www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -297 శనివారం 11 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు

# గ్రామ సభలు





### కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

- 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'
- సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా
- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్ళు

హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:
ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్ధేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. మిగతాది 2లో...

## సొంతూళ్లకు

# పయనం...

2లో

- సంక్రాంతికి సొంతూళ్లకు హైదరాబాద్‌వాసుల పయనం...
- టోల్‌గేట్ల వద్ద రద్దీ పండుగకు సొంతూళ్లకు బయలుదేరిన నగరవాసులు
- బస్సులు, రైళ్లు, విమానాలు, కార్లలో పండుగకు హైదరాబాద్ వాసులు
- పంతంగి టోల్ గేట్ వద్ద బారులు తీరిన కార్లు, ఇతర వాహనాలు




## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

ఫార్ములా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు

700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా

కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



2లో

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా

# వైకుంఠద్వార దర్శనం

వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం

తిరుమలలో శోభాయమానంగా పుష్పాలకంకరణ

స్వర్ణరథం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


4లో



## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

**తెలంగాణకు రూ.3,637 , ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు**

న్యూఢిల్లీ,జనవరి 10 ప్రజావినికిడి:దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ.1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.






2లో

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

2023లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి లండన్‌లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

పరువు నష్టం కేసు వేసిన సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్

రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై రాహుల్ గాంధీకి బెయిల్

## ఒక సిఎంను ఎన్నుకుంటే

# ఆరుగురు ఫ్రీ

కాంగ్రెస్ పాలనలో ఇది తెలంగాణప్రజలకు దక్కిన అదృష్టం

స్వతంత్రభారత చరిత్రలో కనీవినీ ఎరుగని వ్యవస్థ

ఎక్స్ వేదికగా బిఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు

:హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:



తెలంగాణలో ఒ క ముఖ్యమంత్రిని ఎన్నుకుంటే.. ఇంకో అర డజ న్ మంది ఫ్రీగా వచ్చారని, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కెటిఆర్ పేర్కొన్నారు. 1о6 ఆఫర్ సీఎం వ్యవస్థని స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడు చూడలేదె మో అని కెటిఆర్ ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు. వికారాబాద్ సిఎం తిరుపతి రెడ్డికి ఇవే నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని విమర్శించారు. ప్రజా పాలన కాబట్టి ప్రజలకి మీ అనుముల సి ఎంలలో ఎవరు కావాలో ఎంచుకునే అవకాశం ఇవ్వాలని కోరుకుంటునని అన్నారు. సిఎం ఎం పిక కోసం ఐవీఆర్ఎస్ పద్ధతి పెడితే బాగుంటుందేమో చూడండి అని రేవంత్ రెడ్డికి ఒక చిన్న వి న్నపం చేస్తున్నట్లు కెటిఆర్ సూచించారు. **కెసిఆర్‌తో కెటిఆర్ భేటీ** ఫార్ము లా– ఈ కార్ రేస్ కేసు నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ భేటీ అయ్యారు. మిగతాది 2లో...

చీకుర్తి సుదర్శన్, మామిడిపల్లి గ్రామ యువకుల &
వాలిబాల్ అసోసియేషన్ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో

5వ రాష్ట్ర స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ - 2025

Open to all volleyball tournament

మజీద్ మామిడిపల్లి యూత్ వాలిబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలియజేయునది ఏమనగా ప్రాథమిక పాఠశాల వాలిబాల్ గ్రౌండ్, గ్రామం మజీద్ మామిడిపల్లి, మండలం నందిగామ, జిల్లా రంగారెడ్డి నందు రాష్ట్ర సాయి వాలిబాల్ క్రీడా ఉత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించబడినది. కావున టోర్నమెంట్ ని విజయవంతం చేయగలరని మనవి.

తేది: 18 మరియు 19 జనవరి 2025

| ఓపెన్ టు ఆల్ విభాగం | రూరల్ విభాగం |
|---|---|
| మొదటి బహుమతి 50,000/- | మొదటి బహుమతి 20,000/- |
| రెండో బహుమతి 25,000/- | రెండో బహుమతి 10,000/- |
| మూడో బహుమతి 10,000/- | మూడో బహుమతి 5,000/- |

1. ఎంట్రీ ఫీస్ 300/-
2. 18-01-2025 ఉ॥ 10:00 గంటలకు వచ్చిన జట్లకు ఎంట్రీ ఫీస్ ఉండదు.
3. నిర్ణయిత సమయంలో రాని జట్లు క్రాస్ చేయబడును.
4. ఒక జట్టులో ఆడిన ఆటగాడికి వేరే జట్టులో అవకాశం ఉండదు.
5. వీక్షకులకు మరియు క్రీడాకారులకు భోజన సౌకర్యం కలదు.
6. ప్రతి ఆటగాడు యూనిఫామ్ ధరించి పోటీల్లో పాల్గొనగలరు.
7. రూరల్ విభాగంలో పాల్గొన ఆటగాళ్ళు సొంత గ్రామానిక ఆడాలి అధార్‌కార్డ్ తప్పనిసరి.
8. రూరల్ విభాగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ మరియు రంగారెడ్డి జిల్లాలోని క్రీడాకారులకు మాత్రమే అనుమతి.
9. ఎంపైర్ మరియు ఆర్గనైజింగ్ నిర్ణయం తుది నిర్ణయం. ఆటగాళ్ళు ఈ విషయంలో నిర్వాహకులకు సహకరించవలెను.
10. రెండు రోజుల వాలిబాల్ టోర్నమెంట్ కావున సకాలంలో విచ్చేయగలరు.





ఆర్గనైజర్స్

ఏ. మహేష్ 8328425794, ఏ. శ్రీధర్ 9948393155

షఫీ 9948631724, వినయ్ 6303992124

రవి 9542208552

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక

**20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన**

**కొత్తగూడెంలోని పలు ప్రాంతాలలో పర్యటన**

**బృందం పర్యటన గవచ్కు పకడ్బందీ ఏర్పాట్లు**

**విమానాశ్రయం ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు**

**మారనున్న జిల్లా రూపురేఖలు**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల వెల్లడి**

కొత్తగూడెం జనవరి 10 ప్రజావినికిడి:
కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తధ్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందన్నారు. అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి



అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖలో వివరించారు. త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు.

**20న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...ఐ**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

**సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు...**

విమానాశ్రయం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సహకారం మరవలేనిదన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, ఎయిర్ పోర్టుకు కావలసిన భూములను గుర్తించేందుకు సహాయ సహకారాలు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు

**(మొదటి పేజీ తరువాయి)**
సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

# మరుభూమిలా లాస్‌ఏంజిల్స్ నగరం

**కాలి బూడిదైన పదివేల ఆవాసాలు**

**సందెట్లో సడేమియాలా లూటర్లు**

**20మంది అరెస్ట్**

**అగ్నికి ఆహుతైన అతిపెద్ద బన్నీ మ్యూజియం**

లాస్ ఏంజిల్స్ ,జనవరి 10 ప్రజావినికిడి:
ఒకప్పుడు సంపదతో తులతూగిన లాస్ ఏంజెలెస్ నగరం నేడు మరుభూమిని తలపిస్తోంది. అక్కడ ధనవంతులు, హాలీవుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. తాజాగా అక్కడి షరీఫ్ డిపార్ట్‌మెంట్ 20మంది లూటర్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. ఎవరైనా వదిలేసిన ఆస్తుల జోలికివస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సంక్షోభ సమయంలో ప్రజలను దోచుకునేవారు సిగ్గుపడాలని కౌంటీ సూపర్‌వైజర్ కాథరిన్ బెర్జర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. అందుకే షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతాన్ని కార్చిచ్చు పూర్తిగా దగ్ధం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్దదైన బన్నీ మ్యూజియం ఈ కార్చిచ్చులో పూర్తిగా దగ్ధమైంది. ఇక్కడే అతిపెద్ద బన్నీ కలెక్షన్ ఉన్నట్లు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గతంలో స్థానం సంపాదించింది. దాదాపు 46,000 కుందేళ్ల రూపంలో ఉన్న వస్తువులు మంటల్లో కాలిపోయాయి.



ఈ విషయాన్ని ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఇక ఆల్టడెనా ప్రాంతంలో నేడు 83 సంవత్సరాల వృద్ధుడు ఈ కార్చిచ్చులో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మొత్తం 9,000 నిర్మాణాలు కాలిబూడిదయ్యాయి. ఒక్క పాలిసాడ్స్‌లోనే 5,300 నిర్మాణాలు దగ్ధమయ్యాయి. ఉడ్‌లాండ్ హిల్స్‌లో ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కెన్నిత్ కార్చిచ్చును అంటించినట్లు అనుమానించడంతో భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకొన్నాయి. పాలిసాడ్స్‌లో దాదాపు 20 వేల ఎకరాలు, ఈటొన్‌్ఃర్ 13,600 ఎకరాలు, కెన్నెత్‌్ఃర్, 791 ఎకరాలు, సన్‌సెట్‌్ఃర్ 60 ఎకరాలు, హురస్ట్‌్ఃర్ 855 ఎకరాలను దహించేశాయి. ఇప్పటికే 1.80 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలిఫోర్నియా చరిత్రలోనే అత్యంత భారీ నష్టం చేసిన కార్చిచ్చు ఇదే. ఇప్పటివరకు అక్యూవెదర్ అంచనాల ప్రకారం నష్టం 150 బిలియన్ డాలర్లు (సుమారు రూ.12లక్షల కోట్లు)గా ఉంటుందని అంచనా వేసింది. కేవలం 24 గంటల్లోనే ఈ అంచనాలు మూడింతలు పెరగడం గమనార్హం. అమెరికాలోనే అత్యంత ఖరీదైన గృహాలు ఇక్కడ ఉండటమే ఇందుకు కారణమని ఆ సంస్థ ప్రధాన వాతావరణ శాస్త్రవేత్త జోనాథన్ పోర్టర్ తెలిపారు. తీవ్రమైన పెనుగాలుల కారణంగా మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. అమెరికా బీమా రంగం కూడా ఈ కార్చిచ్చు దెబ్బకు కదేలయ్యే పరిస్థితి నెలకొంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం 20 బిలియన్ డాలర్ల వరకు బీమా సంస్థలకు నష్టం రావచ్చని పేర్కొంది. కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమా సంస్థ స్టేట్ ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది. ఆర్థిక వైఫల్యాలను నుంచి కాపాడుకోవడానికే ఇలా చేసినట్లు పేర్కొంది. తాజాగా ఇప్పుడు అదే ప్రాంతంలో కార్చిచ్చు దాదాపు 5,600 ఇళ్లను కాల్చేసింది. గత మూడేళ్లలో చాలా బీమా సంస్థలు ఈ ప్రాంతాల్లో కవరేజీని తగ్గించేశాయి. మరోవైపు దక్షిణ కాలిఫోర్నియాలో కార్చిచ్చు బాధిత ప్రాంతాల్లో ఆరు నెలల పాటు ప్రభుత్వం ఖర్చులు భరిస్తుందని అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. శిథిలాల తొలగింపు వంటి చర్యల్లో సాయం చేస్తామన్నారు. ఓ పక్క వేల మంది అగ్నిమాపక సిబ్బంది అక్కడ మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నా.. గాలుల కారణంగా వ్యాప్తి తీవ్రంగానే ఉంటోంది. తరచూ తక్కువ వాటర్‌ప్రెజర్ కారణంగా నీటిని చిమ్మడంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఫైర్ హైడ్రాంట్స్‌లో కూడా నీరు వెంటనే ఖాళీ అవుతుండటం ఇక్కడి సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచింది.

# సొంతూళ్లకు పయనం... టోల్‌గేట్ల వద్ద రద్దీ

హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:
సంక్రాంతి పర్వదినం కోసం హైదరాబాద్ వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు! తమ తమ సొంతిళ్లల్లో కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య పండుగను జరుపుకోవడానికి నగరవాసులు పట్నాన్ని ఖాళీ చేస్తున్నారు! బస్సులు, రైళ్లు, విమానాలు, సొంత వాహనాల్లో పండుగ కోసం సొంతూళ్లకు బయలుదేరారు.చాలామంది కార్లు, ఇతర వాహనాల్లో బయలుదేరడంతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. తెలంగాణలో రేపటి నుంచి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. దీంతో చాలామంది ఈరోజే కార్లు, ఇతర వాహనాల్లో తమ తమ గ్రామాలకు బయలుదేరారు.పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాలు బారులు తీరాయి. ఈటోల్ ప్లాజా వద్ద విజయవాడ వైపు వెళ్లే మార్గంలో సాధారణంగా 8 టోల్ బూత్‌లు తెరిచి ఉంటాయి. సంక్రాంతి కోసం వాహనాలు బారులు తీరిన నేపథ్యంలో మరో రెండు బూత్‌లను తెరిచారు. పంతంగి టోల్ గేట్ వద్ద పదుల సంఖ్యలో పోలీసులు పని చేస్తున్నారు. చౌటుప్పల్‌లో ఫ్లైఓవర్ లేకపోవడంతో ఇక్కడ కూడా ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అంతరాయం కలగకుండా విధులు నిర్వహిస్తున్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

**ఫార్ములా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు**

**700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా**

**కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు**

హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి: ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఒక సిఎంను ఎన్నుకుంటే ఆరుగురు ఫ్రీ

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో శు క్రవా రం కెటిఆర్‌తోపాటు మాజీ మంత్రి హరీష్‌రావు, బిఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, పాడి కౌ శిక్ రెడ్డిలు కెసిఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన ఎసిబి విచారణ కు సంబంధించిన పలు అంశాలను కెసిఆర్ దృ ష్టి కి కెసిఆర్ తీసుకువెళ్లారు. ఎసిబి విచారణలో అ ధికారులు అడిగిన ప్రశ్నలు, తాను చెప్పిన సమాధానాలను వివరించారు. అలాగే ఈనెల 16వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్(ఇడి) విచారణకు హాజరుకావాల్సి ఉందని కెసిఆర్‌కు కెటిఆర్ తెలిపారు. దీంతో ఈనెల 16న ఇడి విచారణను ఎలా ఎదుర్కొవాలనే అంశంపై కెటిఆర్‌కు అధినేత దిశానిర్దేశం చేశారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన సమావేశంలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు, కేసులతోపాటు పార్టీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపైనా నేతలకు కెసిఆర్ సూచనలు చేశారు.

## కెటిఆర్‌పై మరో కేసు

హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్‌పై కేసు నమోదయ్యింది. అనుమతి లేకుండా ఎసిబి ఆఫీస్ నుంచి బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించినందుకు 221,292,126(2),%తీ/ష% 3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కెటిఆర్‌తో పాటు మరో ఐదుగురు బాల్క సుమన్ ,మన్నె గోవర్ధన్ ,జయసింహ , క్రిశాంక్, గెల్లు శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఫార్ములా ఈ రేస్ కే సులో జనవరి 9న కెసిఆర్ ను ఎసిబి అధికారులు దాదాపు 7 గంటల పాటు వి చారించారు.విచారణ తర్వాత ఎసిబి ఆఫీస్ నుంచి బంజారాహిల్స్ లోని బిఆర్ఎస్ ఆఫీస్ వరకు కెటిఆర్ ర్యాలీగా వెళ్లారు. అనుమతి లేకుండా ర్యాలీ తీసి వాహనదారులకు ఇబ్బంది కల్గించడమే గాకుండా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు కెటిఆర్‌పై ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు. జనవరి 9న విచారణ తర్వాత బయటకు వచ్చిన కెటిఆర్ ఎసిబి ఆఫీస్ దగ్గర మాట్లాడుతుండగా డిసిపి అడ్డుకున్నారు. రోడ్డుపై మాట్లాడొద్దని పార్టీ ఆఫీస్‌కు వెళ్లి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుకోవాలని కెటిఆర్‌కు సూచించారు. దీంతో మీడియాతో మాట్లాడితే మీకెందుకు భయమని డిసిపిపై కెటిఆర్ రుసరుసలాడారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

శనివారం 11 జనవరి 2025

# అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న గంగపుత్ర రాజశేఖర్



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
ముక్కోటి ఏకాదశి సందర్భంగా అంబర్పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లోని శ్రీ వీర అభయాంజనేయ స్వామి వారిని తెలంగాణ బీసీ విద్యార్థి విభాగం నాయకుడు గంగపుత్ర రాజశేఖర్ దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆచార్య ఆత్రేయ ఆధ్వర్యంలో ఆలయాన్ని అన్ని హంగులతో ముస్తాబు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గంగపుత్ర రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా మోసగించించారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 55 శాతం ఉన్నబీసీ జనాభాకు ఇచ్చిన హామీలు మరిచి హైడ్రా పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శబరి అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే స్వాములకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో సంతోష్,సాయి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్



ప్రజావినికిడి,(అంబర్ పేట్) :
అంబర్ పేట్ డివిజన్ సిపిఎల్ లో గల వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ఏకాదశి సందర్భంగా కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పొరేటర్ దంపతులను వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,అంబర్ పెట్ ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.అందరి ఇంట సిరిసంపదలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామ్ రెడ్డి,గోపాల్,పార్టీ నాయకులు సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో చాకలి..రజక..మడేల్ కుల నామాలను మాత్రమే కొనసాగించాలి..

## తెలంగాణ రాష్ట్ర బిజెపి రజక సెల్ కన్వీనర్ ,తెలంగాణ రజక మహిళా సంఘం ఫౌండర్ చైర్మన్మల్లేశ్వరపు రాజేశ్వరి..



ప్రజావినికిడి,(మెట్టుగూడ):శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం ఫౌండర్ చైర్మన్ శ్రీమతి మల్లేశ్వర రాజేశ్వరి బీసీ కమిషనర్ వెనుకబడి తరగతుల చైర్మన్ జి.నిరంజన్ ని అలాగే సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీరంగు ను కలసి రజకులను ధోబి అని పిలవకోడదు పర్యాయ పదంగా కూడా చేర్చ కూడదు అని అంతే గాక సుప్రీంకోర్టు 2017 లో తీర్పు నీస్తూ హరిజన్/దళిత్/ధోబి పదాలను నిషేధించింది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో చాకలి/రజక/మడేల్ పదాలను కొనసాగించి రజక కులాల అస్థిత్వం కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రజక మహిళలు జాన్వి,లక్ష్మి రుక్మిణి,శ్రీనివాస్ పాల్గొన్నారు.ద

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):
అబ్దుల్లాపూర్మెట్మండలం లోనికుత్బుల్లాపూర్ గ్రామంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వేకుజామున కలియుగ ప్రత్యక్ష దైవం కుత్బుల్లాపూర్ గ్రామ శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బీమా గౌని భాస్కర్ గౌడ్ అలాగే గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భీమగౌడ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కుత్బుల్లాపూర్ గ్రామ ప్రజలందరూ ఈ సంవత్సరం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని ఆ వెంకటేశ్వర స్వామి ప్రతి కుటుంబాన్ని చల్లగా చూడాలని తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేస్తే పుణ్య ఫలం లభిస్తుంది..

### వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తో ఉత్తర ద్వార దర్శనంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### హిందూ సనాతన ధర్మం ప్రకారం వైకుంఠ ఏకాదశి ఒక ప్రత్యేకత.. -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే పుణ్యఫలం లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో కలిసి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,హిందూ సనాతన ధర్మం ప్రకారం వైకుంఠ ఏకాదశి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు.వైకుంఠ ఏకాదశి రోజున సూర్య భగవానుడు ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటారని అన్నారు.ఈ రోజున మనం ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుందని అన్నారు. ఆ శ్రీమన్నారాయణ మూర్తి అనుగ్రహంతో పాటు భవ బంధనాలన్నీ కూడా తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.వైకుంఠ ఏకాదశి రోజు ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి మనకు దర్శనమిస్తారని అన్నారు.కాబట్టి ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి అన్నారు.ఆ స్వామివారి చల్లని చూపులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.స్వామి వారిని దర్శించుకున్న వారిలో నాయకులు కొంకళ్ళ చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరి బస్వం అప్ప,తుపాకుల శేఖర్,నెహ్రూ నాయక్, రాయికల్ శ్రీనివాస్, మాధవులు,అంజి యాదవ్,బచ్చలి నరేష్,మాణిక్యం, లింగారెడ్డి గూడ అశోక్, నందిగామ శేఖర్,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి పల్లకి సేవ





ప్రజావినికిడి,(షాద్ నగర్):
శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఉత్సవ విగ్రహాలకు పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు
ఉత్తర ద్వారా దర్శనం సందర్భంగా స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకులు మహిళలు
వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో భక్తులు,ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఉత్సవాలను కన్నుల పండుగ నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ను ఏర్పాటు చేశారు. అర్చకులు రాఘవేంద్ర చార్యుల బృందం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను కొనసాగించారు. అనంతరం పురవీధుల్లో రాత్రి స్వామివారికి పల్లకి సేవ కొనసాగించారు. మహిళా సేవాదళ్ సభ్యులు,ఆలయ కమిటీ నిర్వాకులు భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న కొత్తపేట కార్పొరేటర్ పవన్..



ప్రజావినికిడి,(క్రొత్తపేట):
శుక్రవారం రోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా కొత్తపేట డివిజన్ సౌభాగ్య పురం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం సత్య అలాగే నగర్ కాలనీ శ్రీ హరి హర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ నాయికోటీ వైష్ణవి పాల్గొనడం జరిగింది. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్యానగర్ కాలనీ వాసులు టెంపుల్ చైర్మన్ రవి కుమార్ యాదవ్ సెక్రెటరీ రమణ,రవీందర్, శివరాజ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశి సందర్బంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభం కలగాలి..

## వైకుంఠ ఏకాదశి సందర్బంగా తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎంపి డీకే అరుణ,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
వైకుంఠ ఏకాదశి సందర్బంగా తిరుమలలో వైకుంఠ ఏకాదశి తెల్లవారు జామున మహబూబ్ నగర్ బీజేపీ పార్లమెంటు సభ్యురాలు అరుణ అలాగే తెలంగాణా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంత్రి శ్రీనివాస్,ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. వారితో పాటు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్, రాజవర్ధన్ రెడ్డి,రవి కుమార్ గిరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వైకుంఠ ఏకాదశి సందర్బంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభం కలిగి,పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవర్ధన్ రెడ్డి కోరారు.



# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం




## వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం

### తిరుమలలో శోభాయమానంగా పుష్పాలంకరణ

### స్వర్ణరథం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు





హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:: తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలను తితిదే ప్రారంభించింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన ఆలయంతోపాటు తిరుమల అంతటా 14 టన్నుల పుష్పాలు, 1.5 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో తోరణాలు, పుష్ప అలంకరణను తితిదే ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసింది. ఆలయ సమీపంలోని వైకుంఠంలో మహాలక్ష్మి, విష్ణు అవతారాలతో ఏర్పాటు చేసిన నమూనా భక్తులను ఆకట్టుకుంటోంది. పలు రకాల పుష్పాలు, పండ్లతో ఏర్పాటు చేసిన వైకుంఠం నమూనా భక్తులను మంత్రముగ్ధుల్ని చేస్తోంది. తిరుమలలో ఇలా ఏర్పాటు చేసిన పుష్పాలంకరణతో పాటు పూల మరిమళం భక్తులను ఆకట్టుకుంటోంది. ఎక్కడ చూసిన ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఇకపోతే వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారు స్వర్ణరథంపై మాడవీధుల్లో ఊరేగారు. గోవిందనామ స్మరణలు మార్మోగాయి. భక్తులు స్వామి రథాన్ని తిలకించి పులకించి పోయారు. స్వామిని చూసేందుకు భక్తులు పోటీపడ్డారు. ఇదిలావుంటే వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల దివ్యక్షేత్రం గోవిందనామస్మరణతో మారుమ్రోగింది. రాజకీయ, క్రీడా ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ వేంకటేశ్వరస్వామినిదర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం తెల్లవారుజాము నుంచే ప్రారంభం కాగా ముందుగా వీఐపీలకు దర్శనం కల్పించిన అనంతరం ఉదయం 8 గంటల నుంచి టోకెన్లు గల భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర విమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకుటుంబ సభ్యులు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, మాజీ సీఎం ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుందర, బాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపిచంద్ ), ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు.రు.



## వరంగల్‌లో జర్నలిస్టు అరెస్టు



వరంగల్, ,జనవరి 10 ప్రజావినికిడి: తెలంగాణలో కేసుల పరంపర కూడా కొనసాగుతూనే ఉంది. తాజాగా ఓ జర్నలిస్టును పోలీసులు అరెస్టు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని జర్నలిస్టును అక్రమంగా అరెస్టు చేశారు. ఈ ఘటన వరంగల్ జిల్లాలో వెలుగు చూసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని సోషల్ మీడియాలో పోస్ట్ పెడుతున్నారని గురువారం రాత్రి 11 గంటల సమయంలో జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ని వర్ధన్నపేట ఏఎస్ఐ రాజు పోలీస్ స్టేషన్‌కి పిలిపించారు. రాత్రి 11:30 గంటల సమయంలో రాజకుమార్‌ని కస్టడీలోకి తీసుకుంటున్నామని, వీడియోలు తీయనియకుండా, మాట్లాడినీయకుండా కారులో ఎక్కించుకొని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నుండి జాఫర్ గాడ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అక్కడి నుండి పాలకుర్తికి తీసుకెళ్తామని చెప్పిన పోలీసులు.. ఇప్పటివరకు ఏ పోలీస్ స్టేషన్లో కూడా రాజకుమార్ ఆచూకీ లేని పరిస్థితి ఉందని ఆర్జీటీవీ సిబ్బంది పేర్కొన్నారు.

## పిల్లల పరేడ్‌తో సీఎం సోదరుడికి స్వాగతం

### వైరల్‌గా మారిన వీడియో... నెటిజన్ల ఆగ్రహం





వికారాబాద్,హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:ఆయన ఎంపీ కాదు, ఎమ్మెల్యే కాదు.. అంతకంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ కాదు.. చివరకు సర్పంచ్ కాదు, కార్పొరేటర్ కాదు, కనీసం వార్డ్ మెంబర్ కాదు.. కానీ ఆయనకు పోలీస్ కాన్వాయ్, స్కూల్ పిల్లలతో పరేడ్, చివరికి వికారాబాద్ కలెక్టర్ బాడీగార్డ్ అయ్యాడు. అందరికీ ఆయన సీఎం అన్న.. అయితే ఆ జిల్లాలో మాత్రం ఆయనే సీఎం అనడానికి ఈ వీడియోనే సాక్ష్యం. మరి ఆయన ఎవరో తెలుసా.. సాక్షాత్తు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో ఓ అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేసేందుకు తిరుపతి రెడ్డి భారీ కాన్వాయ్‌తో వచ్చాడు. ఊరి బయటనే ఆయన కాన్వాయ్ ఆగిపోయింది. ఎండలో బడి పిల్లలు ఆయనకు పరేడ్‌తో స్వాగతం పలికారు. ఇక ఏ హోదా లేని తిరుపతి రెడ్డి పక్కనే వికారాబాద్ కలెక్టర్ ఓ సామాన్యుడిలా ఉండిపోయారు. ఇక స్థానిక నాయకులు వంగి వంగి దండాలు పెట్టడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. వీటన్నింటినీ ఎంజాయ్ చేస్తూ తిరుపతి రెడ్డి ఓ ముఖ్యమంత్రి అన్నలా కాకుండా.. తానే ముఖ్యమంత్రిలా ఫీలైపోయారు. తెలంగాణ సీఎం పేరు అందరూ మర్చిపోయేది ఇందుకే అన్న విషయం సీఎం తెలుసుకోవాలి అని సోషల్ మీడియాలో సైటెర్లు వేస్తున్నారు. కుటుంబ పాలన అన్నోడు.. ఈ వీడియో చూడాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకొన్ని రోజులైతే తెలంగాణ సీఎం ఎవరనే ప్రశ్నకు పిల్లలు అనుముల తిరుపతి రెడ్డి తమ్ముడు అనే సమాధానం రాసిన ఉపాధ్యాయులు మార్కులు వేయాల్సిందే అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

## నాకు నా కొడుకుకు న్యాయం చేయండి...

### భర్త ఇంటి ముందు భార్య మౌన పోరాటం.





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కట్నం తీసుకొని పెళ్లి చేసుకున్నాడు.ఆపై బిడ్డను కన్నాడు.సన్నిహితంగా ఉంటేనే విడాకు నోటీసు ఇచ్చాడు.ఇదేంటనిఅమ్మాయితల్లిదండ్రులుపెద్దమనుష్యుల సమక్షంలో ప్రశ్నిస్తే నిష్కారణంగా నాకు వద్దు అంటున్నాడు..దీంతో ఆ అమ్మాయి భర్త ఇంటి ముందు న్యాయం కావాలంటూ కాలనీ వాసుల మద్దతుతో మౌన పోరాటం చేస్తున్న ఘటన సూరారం లక్ష్మీ నగర్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే శ్రీ రమ్య, శ్రీ తేజ లకు 23/02/2023 లో మైనం భాస్కర్ రావ్,విజయలక్ష్మి వాళ్ళ అబ్బాయి తో వివాహం జరిగింది.3 నెలల కాపురం సజావుగా జరిగింది. గర్భవతి అయిన రమ్యను అభార్షన్ చేయించుకో అంటూ భర్త ఒత్తిడి తెచ్చాడు.దీంతో ఆమె అంగీకరించక పోవడంతో భార్యపైకి కోపం పెంచుకున్నాడు. ప్రసవం కోసం పుట్టింటి కి వెళ్ళిన భార్య తో ప్రేమ గా ఉంటూనే పథకం ప్రకారం విడాకులు అప్లై చేసాడు.ప్రసవం తర్వాత బాబును చూడడానికి రాలేదు సరికదా చల్లగా విడాకుల నోటీసు చేతిలో పెట్టాడు.దీంతో రమ్య 9 నెలల కొడుకును తీసుకుని తల్లిదండ్రులతో వచ్చి భర్త ఇంటికి రావడంతో అత్త మామ భర్త రమ్యను బయటకు తోసివేసి ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయారు. దీంతో రమ్య తన గోడును కాలనీ వాసులకు చెప్పి ఇంటి ముందు మౌన పోరాటానికి దిగింది.నాకు నా కొడుకుకు న్యాయం కావాలంటూ కన్నీటి పర్యంతం తో మీడియా ను ఆశ్రయించింది.నేను చేసిన తప్పేంటి కన్న తల్లిదండ్రులు పెద్దమనుష్యుల సమక్షంలో అందరి అంగీకారంతోనే పెళ్లి చేసుకున్నాడు.ఒక బాబుకు జన్మనిచ్చాడు, బంగారు ఇచ్చి మెట్టినిల్లు ఉండికూడా నన్ను నా కొడుకును రోడ్డు పాలు చేసిన భర్తను శిక్షించే న్యాయం చేయాలంటూ బాధితురాలు వాపోతున్నది.



## సూర్యాపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఒడిషాకు చెందిన ఐదురుగు దుర్మరణం

సూర్యాపేట,హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒడిశాలోని రాయగడ ప్రాంతానికి చెందిన ఐదుగురు మృతిచెందారు. ఆగి ఉన్న లారీని ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనాస్థలంలోనే నలుగురు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు చనిపోయారు. 16 మంది కూలీలకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. కూలీలు పనుల కోసం ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# విజయవాడ రహదారిలో రోడ్డు మరమ్మత్తులు

## వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాల్సిందే - హెచ్చరించిన పోలీసు, ఎన్‌హెచ్ఎ అధికారులు

హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:
సంక్రాంతి పండగ సమయంలో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు ఒకదాని వెనుక ఒకటి వరుస కడతాయి. ప్రస్తుతం దారి పొడవునా మరమ్మతు పనులు నడుస్తున్నాయి. ఎల్బీనగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వరకు ఆరు వరుసల విస్తరణ పనులు.. దండుమల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు బ్లాక్‌స్పాట్స్‌లో అండర్‌పాస్‌లు, సర్వీసు రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. డ్రైవింగ్‌లో చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు సంభవించడంతోపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. చాలాచోట్ల పనులు




జరుగుతున్నందున వాహనాలను అప్రమత్తంగా నడపాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు. ఇనామ్‌గూడ వద్ద అండర్‌పాస్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. పండక్కి వెళ్లే వాహనాలతో ఇక్కడ ట్రాఫిక్‌జామ్ అయ్యే అవకాశముందని, వంతెన మీద మట్టి రోడ్డుపై రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకుంటామని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు చెప్పారు. అబ్దుల్లాపూర్‌మెట్,
హయత్‌నగర్ బస్టాప్‌ల వద్ద విస్తరణ చేపట్టకపోవడంతో ఆయాచోట్ల ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తే అవకాశముంది. మరోవైపు దండుమల్కాపురం నుంచి నందిగామ మధ్య తరచూ ప్రమాదాలు జరిగే 17 ప్రాంతాల్లో మరమ్మతు పనులు నడుస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో వాహనదారులు నిదానంగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ పనులు జరిగే చౌటుప్పల్, చిట్యాల తదితర ప్రాంతాల్లో సర్వీసు రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. నిరుడు సంక్రాంతికి చౌటుప్పల్‌లో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. గుత్తేదారుతో మాట్లాడి సర్వీసు రోడ్డులో రాకపోకలకు ఆటంకం లేకుండా చూస్తామన్నారు.

# తిరుమల ఘటనలో ఎవ్వరినీ ఉపేక్షించం

## నేడు మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ
## తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం

తిరుమలజనవరి 10 ప్రజావినికిడి:
వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి బాధ్యులను ఉపేక్షించే ప్రసక్తే లేదని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం తిరుమల అన్నమయ్య భవన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ సమావేశం వివరాలను వెల్లడించారు.



'తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టకరం. చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని మా దృష్టికి వచ్చింది. ఘటనపై ఇప్పటికే సీఎం న్యాయవిచారణకు ఆదేశించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో జరగకుండా చూస్తాం అని అన్నారు. అయితే ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా అన్న అనుమానాలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. మృతుల కుటుంబాలకు చెక్కులు సిద్ధం చేశాం. శనివారం ఉదయం బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేస్తాం. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. క్షమాపణ చెప్పడంలో తప్పులేదు. క్షమాపణ చెప్పినంత మాత్రాన చనిపోయిన వాళ్లు తిరిగిరారు. ఎవరో ఏదో మాట్లాడారని వాటన్నింటికీ స్పందించాల్సిన అవసరం లేదు. తప్పిదం జరిగింది.. ఎలా జరిగింది అనేది విచారణలో తేలుతుంది. విచారణ త్వరగా పూర్తి చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్తాం. ఆ తర్వాతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని నాయుడు తెలిపారు.

# ఆదివాసీల మాతృభాషలో విద్యకు అధ్యయనం

## ఆదివాసీ సంఘాల నేతలో సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:
ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఆదివాసీల మాతృభాషలో విద్యను అందించే అంశాన్ని అధ్యయనం చేయండని అధికారులకు తెలిపారు. ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధుల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆదివాసీ సమస్యలను ఆదివాసీ సంఘాల నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్డు రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించారు. అంతేకాకుండా.. ఐటీడీఏలను బలోపేతం చేయాలని ఆదివాసీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా.. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మొట్టమొదటి సభ ఇంద్రవెల్లిలోనే పెట్టామని అన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని చర్చించుకున్నామని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పూర్తి చేసుకున్నాం.. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా.. ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించి పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్‌ను క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండని చెప్పారు. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి రిపోర్టు అందించాలి.. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి రిపోర్ట్ అందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి.. స్పెషల్ డ్రైవ్ గా తీసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ శాంతికుమారి, మంత్రి సీతక్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# యూట్యూబర్ ఫన్‌బకెట్ భార్గవ్‌కు 20 ఏళ్ల జైలు

## విశాఖ పోక్సో కోర్టు సంచలన తీర్పు

విశాఖపట్నం,జనవరి 10 ప్రజావినికిడి::
విశాఖపట్నం ప్రత్యేక పోక్సో కోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. టిక్‌టాక్, యూట్యూబ్ ద్వారా ప్రాచుర్యం పొందిన యువకుడు 'ఫన్ బకెట్' భార్గవ్‌కు 20ఏళ్ల జైలు శిక్ష విధించింది. 14 ఏళ్ల బాలికపై లైంగిక దాడి చేశాడన్న ఆరోపణలతో భార్గవ్ అరెస్టయిన సంగతి



తెలిసిందే. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు బాధిత బాలికతో టిక్‌టాక్ వీడియోలు చేస్తూ, ఆమెను బెదిరించి, పదేపదే లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ అమానుష చర్య కారణంగా బాలిక గర్భం దాల్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. విశాఖ నగర మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీ డాక్టర్ జి.ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించారు. ఛార్జ్‌షీట్‌తో పాటు, సాక్ష్యాలను కోర్టులో సమర్పించారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాలను పరిశీలించిన విశాఖపట్నం ప్రత్యేక పోక్సో న్యాయస్థానం నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షను విధించడంతో పాటు, బాధిత బాలికకు నష్టపరిహారంగా రూ.4 లక్షలు చెల్లించాలంటూ ఆదేశించింది.

# టిక్కెట్ల పెంపునకు ఓకే..

## స్పెషల్ షోలకు మాత్రం నో

### హైకోర్టు ఆదేశాలతో ఆదేశాలు సవరించిన ప్రభుత్వం

అమరావతి జనవరి 10 ప్రజావినికిడి: సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడానికి తెలుగు సినిమాలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' థియేటర్‌లో సందడి చేస్తుండగా, బాలకృష్ణ 'డాకు మహారాజ్' జనక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న విడుదల కానున్నాయి. ఈ క్రమంలో అదనపు షోలపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. హైకోర్టు తీర్పు ఆధారంగా ఈ మేరకు మెమో విడుదల చేసింది. 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్' సినిమా టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు సంబంధించి వివరణ ఇచ్చింది. ఈ నెల 4న ఇచ్చిన మెమో కేవలం టికెట్ ధరలకు సంబంధించింది మాత్రమేనని స్పష్టం చేసింది. సరైన పోలీసు భద్రత లేకుండా థియేటర్లకు వచ్చే జనాన్ని నియంత్రించటం కష్టమని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అర్ధరాత్రి 1 గంట, తెల్లవారుజామున 4 గంటలకు అదనపు షోలకు అనుమతి నిరాకరించింది. ఉత్తర్వుల ప్రకారం 10 రోజుల పాటు రోజుకు 5 షోలకు మించకుండా ప్రదర్శించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఐదు ప్రదర్శనల్లోనే ఒకటి బెనిఫిట్ షోగా నిర్వహించుకోవచ్చని తెలిపింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, నగర పోలీసు కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది.తాజాగా జారీ చేసిన మెమోతో ఇటు 'గేమ్ ఛేంజర్', అటు 'డాకు మహారాజ్'తో పాటు, 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలకు ఉదయం 4గంటల షో ప్రదర్శించడానికి అనుమతి లేదు. అంటే ఆరో షో రద్దయినట్లే. జనవరి 12న విడుదల కానున్న 'డాకు మహారాజ్' ఏపీలో కొన్ని చోట్ల ఉదయం 4గంటల షోకు టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉంచారు. మరి ఆ షోల పరిస్థితి ఏంటనేది ప్రస్తుతం ప్రశ్నార్థకం. తాజా ఉత్తర్వుల ప్రకారం ఐదు షోలను మాత్రమే ప్రదర్శించనున్నారు. తాజా నిర్ణయం సంక్రాంతి సినిమాల వసూళ్లపై కచ్చితంగా ప్రభావం పడుతుందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# నెక్నాంపూర్ చెరువులో ఆక్రమణల కూల్చివేత

# అక్రమ కట్టడాలను కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్,జనవరి 10 ప్రజావినికిడి:
నగరంలోని మణికొండలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్‌లో ఆక్రమణలను కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన నాలుగు విల్లాలను నేలమట్టం చేసిన హైడ్రా సిబ్బంది.. మరికొన్ని విల్లాలను కూల్చివేయడానికి సన్నద్ధమయ్యారు. అయితే నెక్నాంపూర్ చెరువును కబ్జా చేయడంతో గతంలో రెవన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు కూల్చివేశారు. మూడు సార్లు కూల్చివేసినా మళ్లీ అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు కూల్చివేతలు సాగుతున్నాయి. అలాగే విల్లాలను నిర్మించిన బిల్డర్లపైన హైడ్రా కేసు నమోదు చేసింది. నెక్నాంపూర్ చెరువుపై అక్రమంగా నిర్మించిన దాదాపు 10కి పైగా విల్లాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. గతంలో కూల్చివేతలు చేసినప్పటికీ తిరిగి నిర్మాణాలు చేయడంపై హైడ్రా అధికారులు సీరియస్ అయ్యారు.



అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు వచ్చినటువంటి నేపథ్యంలో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా ఈరోజు కూల్చివేతలను చేపట్టింది హైడ్రా. దాదాపు నాలుగు విల్లాలను కూల్చివేసిన అధికారులు... మరో పది విల్లాలను కూల్చివేయనున్నట్లు తెలుస్తోంది. నెక్నాంపూర్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఈ నిర్మాణాలు వెలిశాయి. గతంలో టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు, రెవన్యూ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఆ తరువాత తిరిగి నిర్మాణాలు వెలిశాయి. మూడు సార్లు కూల్చివేతలు జరిగినప్పటికీ స్థానిక అధికారులను మేనేజ్ చేసుకుని అక్రమ నిర్మాణాలను చేస్తున్నారంటూ స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో నెక్నాంపూర్ చెరువులో వెలసిన అక్రమ విల్లాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం హైడ్రా కమిషన్ రంగనాథ్ అక్కడకు చేరుకుని నెక్నాంపూర్ చెరువుకు సంబంధించిన లేఅవుట్‌లను పరిశీలించారు. ఎంత మేరకు అక్రమాలు జరిగాయనేదానిపై పూర్తి వివరాలు సేకరించిన తర్వాత.. స్థానిక అధికారులు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఇటీవల కాలంలో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. నగర శివారులో ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లపై హైడ్రా ఫోకస్ పెట్టింది. హైదరాబాద్ శివారు నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వాటిపై యాక్షన్ తీసుకోవాలని ఇప్పటికే హైడ్రా అధికారులకు హైడ్రా చీఫ్ కీలక ఆదేశాలు చేశారు. అందులో భాగంగానే మణికొండ నెక్నాంపూర్ చెరువులో వెలసిన అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది.

# నేను మనిషినే..దేవుడిని కాదు :పాడ్‌కాస్టు ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

జనవరి 10 ప్రజావినికిడి:
ఒక రాజకీయ నేత జయప్రదం కావడానికి కావలసిన లక్షణాలను ప్రధాని నరేంద్ర మోడీ జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో పాడ్‌కాస్ట్‌లో వివరించారు. సంభాషణ శక్తి, అంకితభావం, ప్రజలతో అనుసంధానమై ఉండడం ఆవశ్యకమని ప్రధాని మోడీ ఉద్ఘాటించారు. ఒక లక్ష్యం గల వ్యక్తులు కృతకృత్యులు అవుతారని, వ్యక్తిగత ఆకాంక్షలు గలవారు రాజకీయ రంగంలో విఫలం అవుతారని మోడీ అన్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు ఒకరికి అవసరమైన ప్రతిభ గురించిన కామత్ ప్రశ్నకు మోడీ సమాధానం ఇస్తూ, 'రాజకీయాల్లోకి ప్రవేశం సులభమే, కానీ విజయం సాధించడమనేది పూర్తిగా భిన్నమైన సవాల్' అని పేర్కొన్నారు. 'రాజకీయాల్లో విజయం సాధించాలంటే పూర్తి అంకితభావం, మంచి కాలంలో, చెడు కాలంలో ప్రజలతో నిరంతరం మమేకమై ఉండాలి, ఒక జట్టు సభ్యునిగా పని చేసే సామర్థ్యం ఉండాలి. ప్రతి ఒక్కరూ తాము చెప్పేది వింటారని, లేదా తమ వ్యవహరణ తీరును అనుసరిస్తారని ఎవరైనా భావిస్తుంటే వారు పొరబడినట్లే. వారు కొన్ని ఎన్నికల్లో గెలవవచ్చు, కానీ వారు విజయవంతమైన నేతగా ఆవిర్భవిస్తారనే గ్యారంటీ లేదు' అని ప్రధాని మోడీ తన పాడ్‌కాస్ట్ అరంగేట్రంలో చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాట సమయంలోని సవాళ్లు, స్వాతంత్ర్యానంతర భారతంలో రాజకీయ రంగస్థలిలోని సవాళ్ల మధ్య ఆయన పోలిక తెచ్చారు. 'భారత స్వాతంత్ర్య పోరాట సమయంలో విభిన్న నేపథ్యాల వారు పాల్గొని, రకరకాలుగా సేవలు అందజేశారు. కొంత మంది జనానికి విద్యా బోధన చేశారు, ఇతరు ఖద్దరు నేతలో నిమగ్నమయ్యారు, అనేక మంది ఆదివాసీల అభ్యున్నతి కోసం కృషి చేశారు. అయినప్పటికీ వారంతా దేశభక్తి స్ఫూర్తితో సంఘటితం అయ్యారు' అని ప్రధాని మోడీ వివరించారు. 'స్వాతంత్ర్యం తరువాత ఆ వ్యక్తుల్లో కొందరు రాజకీయాల్లోకి ప్రవేశించి, సాటిలేని పరిణతిని, అంకితభావాన్ని, ప్రగాఢ లక్ష్యాన్ని తమతో తీసుకువచ్చారు' అని ఆయన పేర్కొన్నారు.
'వ్యక్తిగత ఆకాంక్షలతో కాకుండా ఒక లక్ష్యంతో రాజకీయాల్లోకి రావడం మంచి వ్యక్తులకు కీలకం' అని ప్రధాని నొక్కిచెప్పారు. 'ఉదాహరణకు మహాత్మా గాంధీని



తీసుకోండి. ఆయన గొప్ప వక్త అయి ఉండకపోవచ్చు, కానీ ఆయన వ్యక్తిత్వం, జనంతో అనుబంధం దేశాన్ని సంఘటితం చేసింది. గాంధీ ఎన్నడూ టోపీ ధరించలేదు, కానీ 'గాంధీ టోపీ'ని ప్రపంచం గుర్తుంచుకుంటున్నది. అదే సిసలైన భావ వ్యక్తీకరణ, నాయకత్వ బలం' అని మోడీ అన్నారు. మాటలతో ఆకట్టుకునే 'వృత్తిగత రాజకీయ నేతలు' స్వల్ప కాలం పనికివస్తారే కానీ చిరకాలం ఉండబోరని ప్రధాని అన్నారు. యువజనుల రాజకీయ ప్రవేశం గురించిన ప్రశ్నకు మోడీ సమాధానం ఇస్తూ, 'దేశానికి సేవ చేయాలనే నిస్వార్థ కాంక్షగల లక్షలాది నిబద్ధులైన యువ రాజకీయ నాయకులు భారత్‌కు అవసరం' అని ఉద్ఘాటించారు. 'రాజకీయాలు ఇవ్వడం, పొందడం, చేయడం గురించి కాదు. అటువంటి దృక్పథం దీర్ఘ కాలం ఉపకరించదు' అని కూడా మోడీ చెప్పారు,
ప్రధాని నరేంద్ర మోడీ జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ ఆధ్వర్యంలోని పీపుల్ బై డబ్లుటిఎఫ్' సీరీస్‌తో పాడ్‌కాస్ట్ అరంగేట్రం చేస్తూ, పొరపాట్లు జరుగుతుంటాయని, వాటికి తాను అతీతుడిని ఏమీ కానని చెప్పారు. 'పొరపాట్లు జరుగుతుంటాయి, నేనూ కొన్ని చేయవచ్చు. నేను కూడా మనిషినే. దేవుడిని కాను' అని కామత్‌తో మోడీ అన్నారు. పాడ్‌కాస్ట్ ఆరంభంలో తన భాషా నైపుణ్య గురించి జెరోధా సహ వ్యవస్థాపకుడు తన భయాన్ని పంచుకుంటూ తనకు 'సరిగ్గా రాని హిందీ' గురించి హాస్యపూరితంగా ప్రస్తావించారు. 'సార్! నా హిందీ బాగుండకపోతే నన్ను క్షమించండి. నేను దక్షిణాదివాడిని. నేను ఎక్కువగా బెంగళూరులో పెరిగాను. మా అమ్మగారి ఊరు మైసూరు. అక్కడ ప్రజలు చాలా వరకు కన్నడ భాష మాట్లాడతారు. మా తండ్రిది మంగళూరు సమీప ప్రాంతం. నేను పాఠశాలలో హిందీ నేర్చుకున్నాను. నాకు ఆ భాషను అంత ధారాళంగా మాట్లాడలేను' అని కామత్ ప్రధాని మోడీతోచెప్పారు. ఇందుకు ప్రధాని మోడీ భరోసాపూర్వకంగా స్పందిస్తూ, "హమ్ దోనో కీ ఐసే హీ చలేగీ' (ఇదే విధంగా కలసి సాగిద్దాం). నేను మీ ముందు కూర్చుని మాట్లాడుతున్నాను, ఒక విధమైన ఆందోళనతో ఉన్నాను. ఇది నాకు సంక్లిష్టమైన సంభాషణ. ఇది నా తొలి పాడ్‌కాస్ట్. మీ ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో నాకు తెలియదు' అని చెప్పారు. రెండు గంటల నిడివి గల ఈ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోడీ తన బాల్యం, విద్య, రాజకీయ ప్రవేశం, ఎదురుదెబ్బలు, ఒత్తిడిని అధిగమించడం, విధాన నిర్వహణ సహా అనేక జ్ఞాపకాలను పంచుకున్నారు. 'మా కుటుంబ సభ్యుల దుస్తులు ఉతుకుతుండేవాడిని. ఆ కారణంగా సరస్సు వద్దకు వెళ్లేందుకు నన్ను అనుమతించేవారు' అని ప్రధాని మోడీ తెలిపారు. ప్రధాని మోడీ స్వయంగా 'ఎక్స్'లో ఈ పాడ్‌కాస్ట్ ట్రెయిలర్‌ను పంచుకున్నారు. 'మీ కోసం దీనిని సృష్టిస్తూ మేము ఆనందించినట్లుగానే మీరంతా ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను' అని ప్రధాని మోడీ రాశారు.


# సాయికుమార్ నాలుగు సింహాలు కాదు...
# 50 ఏళ్ల ప్రస్థానం




సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మించారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. అలా సాయి కుమార్‌కు కన్నడ మాతృ భాష అయింది. కానీ సాయి కుమార్ మాత్రం సౌత్ ఇండస్ట్రీపై తన మార్క్ వేశారు. సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్ 20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాటకంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. ఆ తర్వాత నటుడిగా వెనుదిరిగి చూసుకోలేదు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా 1975లో జనవరి 9న రిలీజ్ అయింది. అంటే నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్ గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు. కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ 2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్ ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటేశాయ, జై లవకుశ, రాజా ది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు. 2006లో సామాన్యుడు చిత్రంలోని పాత్రకు ఉత్తమ విలన్‌గా నంది అవార్డు అందుకున్నారు. 2010లో ప్రస్థానం చిత్రంలో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు సాధించారు. సామాన్యుడు, ప్రస్థానం, రంగ్ తరంగ్ చిత్రాలలో నటనకు గాను ఫిలిం ఫేర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. ప్రస్థానం సినిమాకు టీఎస్సార్–టీవీ 9 అవార్డును అందుకున్నారు. ఇక వెండితెరపైనే కాకుండా మాంచి కిక్కిచ్చే గేమ్ షో అంటూ బుల్లితెరపై 'వావ్' అనిపించుకున్నారు సాయి కుమార్.



## 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్ బాలయ్య అరాచకం అంతే..!




నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన 'డాకు మహారాజ్' సినిమా నుంచి మరో ట్రైలర్ విడుదలైంది. ప్రేక్షకుల్లో మరింత ఉత్తేజాన్ని నింపేందుకు రిలీజ్ ట్రైలర్ పేరిట మరో వీడియోను మేకర్స్ విడుదల చేశారు. బాలయ్య యాక్షన్, బీజీఎం, డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే విడుదలైన మొదటి ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెంచేసిన చిత్రం యూనిట్.. తాజాగా విడుదలైన రిలీజ్ ట్రైలర్‌తో మరింత హైప్‌ను క్రియేట్ చేశాయి. కాగా, ఆదివారం నాడు (ఈ నెల 12న) ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. తమన్ మ్యూజిక్ అందించిన ఈ మూవీని సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మించారు. బాలకృష్ణ సరసన శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్, ఊర్వశి రౌతేలా హీరోయిన్లుగా నటించారు. ఇక అనంతపురంలో గురువారం జరగాల్సిన డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్.. తిరుపతి దుర్ఘటన నేపథ్యంలో రద్దు అయిన విషయం తెలిసిందే. దాంతో ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ హెూటల్ లో ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు మేకర్స్.



## ఒక్క హీరోయిన్ కోసం ఇద్దరు హీరోల సీరియస్ లవ్ వార్..!

ఈమధ్య కాలంలో వెండి తెరపై ప్రేమ కథలు రావడం చాలా అరుదుగా మారింది. ముఖ్యంగా స్టార్ హీరోలు పూర్తి యాక్షన్ సినిమాలు చేస్తున్న నేపథ్యంలో లవ్ మూవీస్ కొరత ఏర్పడింది. గతంలో ఎక్కువగా వచ్చిన ట్రై యాంగిల్ లవ్ స్టోరీ సినిమాలు అసలు కనిపించడం లేదు. ఆ గ్యాప్‌ను ఫిల్ చేయడానికి బాలీవుడ్ స్టార్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ప్రస్తుతం రూపొందిస్తున్న భారీ లవ్ అండ్ యాక్షన్ మూవీ 'లవ్ అండ్ వార్'. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్, ఆలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయ్యింది. వచ్చే ఏడాది మార్చి నెలలో ఈ సినిమాను విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ ట్రై యాంగిల్ లవ్ స్టోరీ మూవీలో రణబీర్ కపూర్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ప్రస్తుతం రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ మధ్య సాగే అతి పెద్ద యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ జరుపుతున్నారు. ఇద్దరు హీరోల మధ్య సాగే ఈ లవ్ వార్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తనదైన మార్క్‌తో ఈ యాక్షన్ సీన్స్‌ను రూపొందిస్తున్నాడట. భారీ మొత్తంలో ఈ యాక్షన్ సన్నివేశం చిత్రీకరణకు ఖర్చు చేస్తున్నారు అని సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు సంజయ్ లీలా భన్సాలీ ఎక్కువగా పీరియాడిక్ డ్రామా, యాక్షన్ డ్రామా సినిమాలు చేశాడు. కానీ మొదటి సారి ఒక ట్రై యాంగిల్ లవ్ స్టోరీతో రాబోతున్నాడు. కథలో ఉండే ట్విస్ట్‌లతో పాటు దర్శకుడు చూపించే స్క్రీన్ ప్లేతో సినిమా సూపర్ హిట్ కావడం ఖాయం అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. లవ్ అండ్ వార్ టైటిల్‌లోనే కథను సగానికి పైగా చెప్పేశాడు. సినిమాలో ప్రేమ ఉంటుంది.. ఆ ప్రేమ కోసం వార్ జరుగనుందని క్లియర్‌గా ఉంది. కనుక లవ్ సీన్స్‌తో పాటు సినిమాలో రణబీర్ కపూర్, ఆలియా భట్ మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలు అత్యంత కీలకంగా ఉంటాయని తెలుస్తోంది. రణబీర్ కపూర్, ఆలియా భట్ జంటగా నటించిన సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో ఈ సినిమాకు ఎలాంటి స్పందన దక్కుతుంది అనేది చూడాలి. ఈ సినిమాలో రణబీర్ కపూర్, ఆలియా భట్‌ల పాత్రలు ఎలా ఉంటాయి, వారి మధ్య సంబంధం ఏ విధంగా ఉంటుంది అనే విషయాలు తెలుసుకునేందుకు చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకోవడం కోసం సంజయ్ లీలా భన్సాలీ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. మార్చి 20, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈ ఏడాది ద్వితీయార్ధంలో సినిమా షూటింగ్ ముగించనున్నారు.




## నేటి నుంచి ఓటీటీలో అల్లరి నరేశ్ 'బచ్చల మల్లి'

%అల్లరి నరేశ్, అమృత అయ్యర్ హీరోహీరోయిన్లుగా నటించిన మాస్ యాక్షన్ మూవీ 'బచ్చల మల్లి' ఓటీటీలోకి వచ్చేసింది. సంక్రాంతి కానుకగా నేటి నుంచి 'ఈటీవీ' విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. సుబ్బు మంగదేవి దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ డిసెంబర్ 20న రిలీజ్ అయింది. నెల రోజులు కూడా కాకుండానే అప్పుడే ఓటీటీకి వచ్చేసింది. చిన్నప్పటి నుంచి ఎంతో చురుకైన బచ్చల మల్లికి తండ్రి అంటే ఎంతో ఇష్టం. అయితే, తండ్రి తీసుకున్న ఓ నిర్ణయంతో బచ్చల మల్లి చిన్న వయసులోనే చెడు దారి పడతాడు. కాలేజీ చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టి ట్రాక్టర్ నడుపుతుంటాడు. గొడవల్లో దూరుతుంటాడు. ఈ క్రమంలో అతడి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) ప్రవేశిస్తుంది. ఆ తర్వాత ఏం జరిగిందనేది ఈ మూవీ కథ.

## మరోసారి ప్రేక్షకుల ముందుకు ఆదిత్య ఓం



లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బందీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పోరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613